




## అట్టహాసంగా జనార్ధన్ జన్మదిన వేడుకలు

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జనవరి : 21 ఆదివారం సంపుటి : 28 సంచిక : 16

# మంత్రి తప్పిదాలు..





## చంద్ర శేఖరుడు సరిదిద్దుతాడా ....?

### - వైకాపా అభిమానులను వీడని అనుమానాలు!

అగ్ని న్యూస్,మార్కాపురం: యర్రగొండపాలెం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెసు పార్టీకి కంచుకోట అంటే నమ్మాల్సిందే. నియోజకవర్గం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీ, ఆ తర్వాత వైయస్సార్ కాంగ్రెసు పార్టీ విజయం సాధించడం తెలిసిందే. ఈ నియోజకవర్గం నుంచి ఒక సారి కాంగ్రెస్ పార్టీ తరపున,మరోసారి అంటే ప్రస్తుతం మంత్రి సురేష్ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నుంచి గెలుపొందారు. వైకాపా కు కంచుకోట వంటి యర్రగొండపాలెం నియోజకవర్గం లో ఎందుకో,ఏమో కానీ గత నాలుగు సంవత్సరాలుగా కోటలకు బీటలు వారుతున్నాయి. నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో, ఇంకా చెప్పాలంటే అన్ని గ్రామాల్లో పార్టీ రెండు వర్గాలుగా విడిపోయింది. నాయకుల నడుమ పొరపొచ్చాలు వస్తే, వాటిని సరిచేయాల్సిన నాయకులే ఆజ్యం పోశారు. దీంతో పొరపొచ్చాలు ఇంతింతై వటుడింతై అన్న చందాన వర్గాలు, వైషమ్యాలు పెరిగిపోయాయి.దీనికి కారణం ఎవరు? అంత మేధావి కూడా వర్గాలను కట్టడి చేయకపోగా ఎందుకు వాటిని ఎగదోశారు....
మంత్రి సురేష్ విషయానికొస్తే వ్యక్తిగతంగా మంచి నాయకుడుగా చెప్పుకోవచ్చు.కానీ ఆయనను ఎర్రగొండపాలెం నియోజకవర్గ మార్పు ఎందుకు చేశారని సామాన్యప్రజల ప్రశ్న...?రాజకీయంగా పెద్దారవీడు మండలము విషయానికొస్తే ఇక్కడ ఎస్సీలు, బీసీలు, మైనార్టీలు అత్యధిక ఓటర్లుగా ఉన్నారు..కానీ మంత్రి  ఎస్సీ, బీసీ, మైనార్టీ నాయకులను, కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించ లేదనడం జగమెరిగిన సత్యం.. ఎస్సీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు గెలుపొంది , మంత్రిగా  పనిచేసిన ఆయన మండలంలో ఒక్క ఎస్సీ,బీసీ, మైనార్టీ నాయకుని కూడా ప్రోత్సహించలేదని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

..2వ పేజీలో

# తాటిపర్తి ఆత్మీయ సమ్మేళనానికి తరలివచ్చిన జనం







అగ్ని న్యూస్, దోర్నాల: ఎర్రగొండపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన ఇన్చార్జిగా నియమితులైన తాటిపర్తి చంద్రశేఖర్ శనివారం దోర్నాలలో నిర్వహించిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కు జనం తరలి వచ్చారు.దోర్నాల ఎంపీపీ గుమ్మ పద్మజ యల్లేష్,వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి, గంట గురువారెడ్డి,ప్రజా ప్రతినిధులు వైఎస్సార్సీపీ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక శివసదనంలో సమ్మేళనం నిర్వహించారు. తొలుత  ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన తాటిపర్తి చంద్రశేఖర్ ను దుశ్శాలువాలతో ఘన స్వాగతం పలికి సత్కరించారు.స్థానిక మిర్చి యార్డ్ నుండి డప్పు వాయిద్యాలతో,

..2వ పేజీలో

# అట్టహాసంగా జనార్ధన్ జన్మదిన వేడుకలు

అగ్ని న్యూస్, ఒంగోలు: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ జన్మదిన వేడుకలు శనివారం ఒంగోలు పట్టణంలో అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా టిడిపి నాయకులు, కార్యకర్తలు జనార్ధన్ తో కలిసి పట్టణంలోభారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు జనార్దన్ ని గజమాలతో సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో దామచర్ల తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఒంగోలు నుండి దామచర్ల గెలుపు తధ్యం అని ప్రకటించారు.వల్లూరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# మంత్రి తప్పిదాలు.. చంద్ర శేఖరుడు సరిదిద్దుతాడా ....?

అంతేకాకుండా గ్రామ స్థాయిలోనీ ఎస్సీ, బీసీ, మైనార్టీ నాయకులు,కార్యకర్తలు తమ సమస్యను చెప్పుకోవడానికి మంత్రి దగ్గరికి వెళ్తే ఆయన ఆ సామాజిక వర్గ నాయకుడు ని తీసుకొచ్చావా? అనడంతో వారు చేసేదేమీ లేక వెను దిరిగిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి అని ఎస్సీ, బీసీ సామాజికవర్గానికి చెందిన నాయకులు వాపోయారు.మండలంలో ఎస్సీ, బీసీ, మైనార్టీ లలో ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు, బలమైన మండల నాయకులు అనేకమంది ఉన్నా స్టేజి మీద కూర్చునే అర్హత ఒక్కరికి అంటే ఒక్కరికి కూడా లేదు అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం అవుతుంది అని పార్టీ నాయకులు కొందరు పేర్కొంటున్నారు.మండలంలో ప్రతి గ్రామంలో ముగ్గురు సచివాలయ కన్వీనర్ లను నియమిస్తే వారిలో ఎంతమంది ఎస్సీ, బీసీ, మైనార్టీ నాయకులను నియమించారు. అసలు మండలంలో ఎస్సీ, బీసీ, మైనార్టీ నాయకులు లేరా అని ప్రశ్నిస్తున్నారు.వైయస్సార్ కాంగ్రెసు పార్టీకి మంచి క్యాడర్ఉన్న పెద్దారవీడు మండలంమండల నాయకులు చేసిన తప్పిదానికి మంత్రి బలి అయ్యారా...? అనేది కూడా చర్చించదగ్గ విషయం.

ఇంకా టిడిపి ఇంచార్జ్ విషయానికొస్తే గత మూడు సంవత్సరాల నుండి నాయకులను పక్కనపెట్టి ఇప్పటికే ఎస్సీ, బీసీ, మైనార్టీ కాలనీలలో ఒక రౌండ్ వేసి నాయకులకు సముచిత స్థానం కల్పిస్తానని భరోసా ఇస్తూ ముందుకు వెళ్తున్నారు...ఇప్పటివరకు ఏ నాయకుడు ఓటు అడగని ఎస్సీ కాలినీలలో కూడా ఆయన పర్యటించి ఈ ఒక్కసారి నన్ను ఆదరించాలని కోరుతూ ముందుకు వెళ్తున్నారు..ఎలక్షన్ లు మూడు నెలలే ఉండడంతో చంద్రశేఖర్ తన రాజకీయ చతురతతో ప్రతి గ్రామంలోని ఎస్సీ ,బీసీ, మైనార్టీ నాయకులు, కార్యకర్తలను ప్రోత్సహించి వారికి రాజకీయ సముచిత స్థానం కల్పించి మండల రాజకీయ పదవులు ఇవ్వకపోతే మంత్రి చేసిన తప్పిదం మరలా పునరావృతం కావడం ఖాయమని మండల నాయకులు, కార్యకర్తల అభిప్రాయపడుతున్నారు...నేడు జరిగే మండల ఆత్మీయ సమ్మేళనం లో ఎంతమంది ఎస్సీ, బీసీ ,మైనార్టీ నాయకులకు ప్రాధాన్యం లభిస్తుందో వేచి చూడాలి మరి!.

# తాటిపర్తి ఆత్మీయ సమ్మేళనానికి తరలివచ్చిన జనం

బాణాసంచా పేలుస్తూ ర్యాలీగా బయలుదేరి పూల వర్షం కురిపించారు. నటరాజ్ కూడలిలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రిడాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించిన అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జాతిపిత గాంధీ మహాత్ముడు, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలతో నివాళులు అర్పించారు.అనంతరం స్థానిక శివ సదంలోని సభా ప్రాంగణానికి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తల కేరింతల మధ్య భారీగా బయలుదేరి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. తాడిపత్రి చంద్రశేఖర్, దోర్నాల మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రజలు చేరువలో ఉన్నాయని, వైఎస్ఆర్సిపి ప్రభుత్వం నాలుగు లక్షల 70 కోట్లతో ఎన్నో రకాల అభివృద్ధి పనులు చేపట్టిందని, విద్యార్థినీ విద్యార్థులకు భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ట్యాబులు అందజేసిన ఘనత వైఎస్ఆర్సిపికి దక్కుతుందని చంద్రశేఖర్ అన్నారు.

బాబు రావాలి జాబు రావాలి అన్నారు, కానీ బాబు ప్రభుత్వంలో ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయని ప్రశ్నించారు. నూతనంగా సచివాలయ వ్యవస్థ ప్రవేశపెట్టి నిరుద్యోగులైన విద్యావంతులకు సచివాలయ వ్యవస్థ ద్వారా ఉపాధి చూపిన ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్సిపి ప్రభుత్వంఅన్నారు.దోర్నాల సర్పంచ్ చిత్తూరు హారిక మాట్లాడుతూ మండల పరిధిలో త్రాగునీటి ఎద్దడి ఉందని తాడిపత్రి చంద్రశేఖర్ దృష్టికి తీసుకువెళ్లడంతో నేటి సమస్య తీర్చడానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.తాడిపత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ మనమంతా ఒక కుటుంబం అని కుటుంబంలో పొరపొచ్చాలు ఉంటే తాము సమన్వయంతో సరి చేసుకోవాలని మనమంతా ఏకతాటిపై నడిచి వైఎస్ఆర్సిపి జెండా విజయ బావుటా ఎగరవేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ నాయకులు మాజీ జెడ్పిటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి, ఒంటేరురమణ,జడ్పిటిసి లతా బాయ్ మండల పరిధిలోని సర్పంచులు,ఎంపీటీసీలు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొని పరిచయ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డిమాండ్ల సాధనకై రోడ్డెక్కిన అంగన్వాడీలు



అగ్ని న్యూస్,పొదిలి: విశ్వనాథపురం సెంటర్లో అంగన్వాడీ కారకర్తలు ఒంగోలు- కర్నూలు జాతీయ రహదారిపై తమ డిమాండ్లు నేరవేర్చాలని కొరుతు రాస్తారోకో నిర్వహించారు. తమ వేతనాలు పెంచాలని కోరుతూ 42 రోజుల నుంచి నిరసనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోక పొవడం దురదృష్టకరమన్నారు. రాస్తారోకోతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచి పోవడంతో ఎస్ఐ వెంకట సైదులు రంగంలోకి దిగి అంగన్వాడీ కార్యకర్తలకు సర్ది చెప్పి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

## గొర్రెల మేకల పెంపకం దారుల శిక్షణ తరగతులు ప్రారంభం



అగ్ని న్యూస్,పెద్దారవీడు:గొర్రెల మేకల పెంపకం దారుల విద్య శిక్షణ తరగతులు శనివారం చీమకుర్తిలో ప్రారంభమయ్యాయి. ఈ తరగతులలో పెద్దారవీడు మండలం పెద్దారవీడు గ్రామం నుంచి బొమ్మనబోయిన శివయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు నాలి కాశయ్య, మండల ప్రెసిడెంట్ పుచ్చకాయల బాలయ్య, బత్తుల కాటమయ్య, బత్తుల ఎల్లయ్య, బత్తుల ఆవులయ్య తదితరులు హాజరయ్యారు.

## రామసముద్రంలో కుల గణన కార్యక్రమం



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం కుల గణన కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సర్వేలో భాగంగా త్రిపురాంతకం మండలం రామసముద్రం గ్రామంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఇంటింటికి తిరిగి కుల గణన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది అచ్యుతరావు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## దామచర్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శాసనాల




అగ్ని న్యూస్,ఒంగోలు: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పుట్టినరోజు సందర్భంగా శనివారం ఉదయం పార్టీ కార్యాలయంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంగన్వాడీల సమ్మెకు టిడిపి నాయకుల మద్దతు



అగ్ని న్యూస్,కంభం: స్థానిక కందులాపురం సెంటర్ లో శనివారం అంగన్వాడి కార్యకర్తలు చేస్తున్న నిరసన దీక్షలకు టీడీపీ నాయకులు మద్దతు తెలిపారు. నిరసన దీక్షల ప్రాంగణానికి చేరుకున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు దాదా మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కేతం శ్రీనివాస్,కార్యకర్తలు, పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య నవోదయ ప్రవేశ పరీక్ష



అగ్ని న్యూస్,మార్కాపురం: జవహర్ నవోదయ ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా ముగిసిందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.స్థానికంగా నాలుగు పరీక్ష కేంద్రాలను విద్యార్థుల కొరకు కేటాయించారు. ప్రతి పరీక్ష కేంద్రం నందు 336 మంది విద్యార్థులు పరీక్ష రాసే విధంగా ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) సెంటర్ నందు 336 మంది విద్యార్థులకు గాను 180 మంది విద్యార్థులు హాజరయ్యారని చీఫ్ సూపరిండెంట్ గా వ్యవహరించిన మునగాల చంద్ర శేఖర్ రెడ్డి తెలియజేశారు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు 336 మందికి 204, రాయవరం గురుకుల పాఠశాల నందు 336 మందికి 224 వివేకానంద విద్యాపీఠం కేంద్రం నందు 336 మందికి 204 విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. మొత్తంగా 1344 వంది విద్యార్థులకు గాను 811 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 533 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) కేంద్రం నందు డిప్యూటీ డిఇఓ చంద్రమౌళి, ఎంఈఓ రాందాస్ నాయక్, జవహర్ నవోదయ ప్రిన్సిపల్ గణపతి తనిఖీ చేశారు.. అబ్జర్వర్ గా స్వాతి విధులు నిర్వర్తించారు.

## సుబ్బారెడ్డి ని పరామర్శించిన బిజెపి నాయకులు



అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు నియోజకవర్గానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు శనివారం మార్కాపురం నియోజకవర్గం కొనకనమిట్ల మండలం చౌటపల్లికి చెందిన భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి కల్లం సుబ్బారెడ్డి ని పరామర్శించారు. ఇటీవల అధికార పార్టీకి చెందిన నాయకులు, కల్లం సుబ్బారెడ్డి పై దాడికి పాల్పడడంపై భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దాడికి పాల్పడ్డ వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని వారిపై కేసు నమోదు చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.

# నేడు పెద్దారవీడు మండలవైసీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం



అగ్ని న్యూస్, పెద్దారవీడు: ఆదివారం మండలంలోని కుంట జంక్షన్ లో యర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ మండల వైసిపి కార్యకర్తల ఆత్మీయసమావేశానికి ముఖ్య అతిథిగాహాజరవుతారని మండల ముఖ్య నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వైసిపి పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ కుంట సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి సెంటర్ నందు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించి అనంతరం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల నాయకులు, వార్డు నెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా హాజరై ఈ ఆత్మీయ సమావేశంలో పెద్దఎత్తున పాల్గొని విజయవంతంచేయాలని మండల నాయకులు దుగ్గెంపూడి వెంకటరెడ్డి,జడ్పీటీసీ చలమారెడ్డి, ఎంపీపీ పెద్ద గురవయ్య,మండల కన్వీనర్ కృష్ణారెడ్డి తెలిపారు

## కుల గణన ను లోపాలు లేకుండా సక్రమంగా నిర్వహించాలి

### - నగర పంచాయతీ కమిషనర్ రామకృష్ణయ్య



అగ్ని న్యూస్, గిద్దలూరు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేలో భాగంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వై రామకృష్ణయ్య ఆధ్వర్యంలో గిద్దలూరు నగర పంచాయతీలో కుల గణన సర్వే 13 వ వార్డ్ లో ప్రారంభించారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు సంయుక్తంగా ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహిస్తున్నారు. కుల గణన సర్వేలో ఎటువంటి లోపాలు లేకుండా సక్రమంగా నిర్వహించాలని ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై సమగ్ర వివరాలు సేకరించాలని కమీషనర్ రామకృష్ణయ్య స్పష్టం చేశారు. ఈనెల 19 వ తేది నుండి 28వ తేదీ వరకు అనగా 10 రోజుల పాటు సర్వే జరుగుతుంది. స్థానికంగా అందుబాటులో లేని ప్రజలు వారి వివరాలను 29వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు ఐదు రోజుల పాటు తమ పరిధిలోని సచివాలయంలో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ కాలనీ సచివాలయ అడ్మిన్ ఉమా మహేశ్వర రెడ్డి, వాలంటీర్ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## 30 వ వార్డులో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం




అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు వారి సతీమణి కందుల వసంతమ్మ,నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి మార్కాపురం పట్టణంలోని 30వ వార్డులో శనివారం భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వారు ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్ళి యోగక్షేమాలను కనుక్కొని రాబోయే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోఅమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతిఒక్కరికి వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు మహిళలు, 30 వార్డ్ తెలుగు మహిళలు , పట్టణ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల భవిష్యత్ ప్రణాళికలపై తంగిరాల పల్లి నాయకులతో ఎరిక్షన్ సమావేశం



అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలోని తంగిరాలపల్లి గ్రామంలోని బూత్ నంబర్ 262, 263 పరిధిలో ఉన్న క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ ఇంచార్జ్ లు, ముఖ్య నాయకులతో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం రాబోయే ఎన్నికలపై భవిష్యత్ ప్రణాళికను టిడిపి నాయకులకు యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్-ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ...పట్టణ స్థాయిలో నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ మేనిఫెస్టోను ప్రజల్లోకితీసుకెళ్లాలని, అలాగే రాబోయే ఎన్నికలపై కార్యాచరణను నాయకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి ,మాజీ మండల పార్టీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు గుమ్మా గంగరాజు,జడ్డా రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు తోకల ఎల్లయ్య యాదవ్, ఐటీడీపీ జిల్లా అధ్యక్షులు నక్క శ్రీనివాస్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల అబ్రహం, బూత్ ఇంచార్జ్ లు, టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# నూతన ఓటర్లతో ప్రధాని మమేక కార్యక్రమం



అగ్ని న్యూస్, ఒంగోలు : నూతన ఓటర్లను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోడీ ఈనెల 25న దేశవ్యాప్తంగా 5వేల ప్రదేశాలలో యువతతో మమేకమవుతారని బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు వంశీ కృష్ణ తెలిపారు. మన రాష్ట్రంలో కూడా 175 నియోజకవర్గాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలనే ఉద్దేశ్యముతో బీజేవైయం ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా శనివారం ఒంగోలు క్విస్ కాలేజీను సందర్శించి కార్యక్రమం నిర్వహించమని యాజమాన్యాలను కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు దామోదర్, రాష్ట్ర నాయకులు జీవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# స్వతంత్ర పరిశీలకులు బహిరంగ విచారణలో తప్పక పాల్గొనాలి

అగ్ని న్యూస్,మార్కాపురం: స్వతంత్ర పరిశీలకులు బహిరంగ విచారణలో తప్పక పాల్గొనాలని జిల్లా విజిలెన్స్ అధికారిణి ఝాన్సీ తెలిపారు. శనివారం మండలంలో సోషల్ ఆడిట్ కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టి ఏ, ఎఫ్ ఏ పాత్రను వారు చేసే సాధారణ తప్పులను వివరించి అన్ని రిజిస్టర్లను సరిగ్గా నిర్వహించాలని, ఆడిట్ బృందానికి పని స్థలాలను చూపించాలని వారిని కోరారు.మార్కాపురం యం పి డి ఓ చందన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలను రేపటి నుండి సోషల్ ఆడిట్ బృందం సందర్శించనుంది అని వివరించారు. ఇందుకు సంబంధించి అన్ని రికార్డులను సోషల్ ఆడిట్ బృందానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పీ సుబ్బారావు,ఎంపీడీవో తోట చందన,ఏపీఓ జీవరత్నం, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.




## వృధాగా పోతున్న కంభం చెరువు నీరు

### - పట్టించుకోని అధికారులు



అగ్ని న్యూస్, కంభం: కంభం చెరువు లో నీరు వృధాగా పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మండలంలోని హజరత్ గూడెం పంచాయతీ పరిధిలో పంట కాలువకు ప్రస్తుతం నీఏముందో అని నీటిపారుదల శాఖ అధికారులు నీటిని ఎందుకు వృధా చేస్తున్నారో అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.సుమారు రెండు నెలల క్రితం ఇదేవిధంగా ఇదే పంట కాలువ గుండా నీరు వృధాగా పోతుండడంతోస్థానికులు ఫిర్యాదు చేయగా హజరత్ గూడెంలోని శనగ పంటకు నీళ్లు పెడుతున్నామని అధికారులు చెప్పడం విశేషం. ఎన్నడూ లేనిది పప్పు సెనగ పంటకు చెరువులో నీరు వదలడం ఏమిటి అని పలువురు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక చెరువులో నీళ్లు నానాటికి తగ్గుతుండడంతో రానున్న వేసవిలో ప్రజలు తాగునీటికి అనేక అవస్థలు పడవలసి వస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నీరు వృధాగా పోకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రూ. 2.25 కోట్ల నగదు స్వాధీనం



అగ్ని న్యూస్, ఒంగోలు: బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్న క్రమం లో  కారులో తరలిస్తున్న రూ. 2. 25 కోట్ల నగదును పోలీసులు గుర్తించారు.ప్రొద్దుటూరు నుంచి విజయవాడకు ఈ నగదును తీసుకెళ్తున్నట్లు డ్రైవర్ చెప్పారు. అయితే సరైన ఆధారాలు లేని కారణంగా నగదును పోలీసులు సీజ్ చేశారు. ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఎలాంటి పత్రాలు లేకుండా నగదును తరలించొద్దని, తనిఖీల సమయంలో వివరణ సరిగా ఉండాలని పోలీసులు తెలిపారు. ఎలాంటి ఆధారాలు చూపించకపోతే సీజ్ చేస్తామని హెచ్చరించారు. అక్రమంగా తరలిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు వార్నింగ్ ఇచ్చారు.. బాపట్ల డిఎస్పి వెంకటేశులు, సంతమాగులూరు సిఐ నరసింహారావు, య ద్దనపూడి ఎస్ఐ వి నాగ శ్రీను పాల్గొన్నారు.




## కొలభీమునిపాడు లో టీడీపీ నాయకుల పర్యటన



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి తండ్రి కందుల నారాయణరెడ్డి (పెద్దాయన) మార్కాపురం మండలం లోని కొలభీమునిపాడు ( గామం లో " భవిష్యత్తు గ్యారెంటీ "కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వారు ప్రతి ఒక్కరి ఇంటికి వెడలి యోగక్షేమాలను కనుక్కొని రాబోయే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి , యూత్ ఉపాధ్యక్షులు బొగ్గు శేఖర్ రెడ్డి, దూదేకుల మస్తానయ్య, నాగిరెడ్డి, జంకె రమణారెడ్డి, తెలుగుదేశం నాయకులు, గ్రామ తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## యుజిసి నెట్ లో విజయం సాధించిన సచివాలయం ఉద్యోగి



### - అసిస్టెంట్ ప్రొఫెసర్ కు అవకాశం పొందిన వైష్ణవి




అగ్ని న్యూస్,మార్కాపురం: ప్రతిష్టాత్మక యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) నేషనల్ ఎలిజిబుల్ టెస్ట్ (నెట్)కి మార్కాపురం పట్టణానికి చెందిన సచివాలయ ఉద్యోగి వైష్ణవి ఎంపికైంది. నెట్ పరీక్షల్లో లక్షలాది మంది పోటీ పడగా,వైష్ణవి జాతీయ స్థాయిలో క్వాలిఫై అయి చరిత్ర సృష్టించింది. గత ఏడాది డిసెంబర్ నెలలో నెట్ పరీక్ష 83 సబ్జెక్టులకునిర్వహించారు.ఈ అర్హత పరీక్ష కు మొత్తం 6,95,928 మంది హాజరయ్యారు. వీరిలో ఎంబిఎ విభాగం నుంచి 17,439మంది పోటీపడ్డారు.వీరి నుంచి కేవలం 668 మంది మాత్రమే విజయం సాధించగా, వీరిలో మార్కాపురం వాసి వైష్ణవి ఒకరు.ఓసి జనరల్ కేటగిరీ కింద కేవలం 3.83శాతం మంది మాత్రమే అర్హత పొందడం, అందులో వైష్ణవి ఉండడం పట్ల మార్కాపురం వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నెట్ లో విజయం సాధించడంతో ఆమె అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేసే అర్హత సాధించారు. మార్కాపురం మండలంలోని గొట్టిపడియ సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న వైష్ణవి నెట్ క్వాలిఫై కావడం పట్ల సచివాలయం సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.వైష్ణవి మొత్తం300 మార్కులకు గాను 178 మార్కులు సాధించి ఓసి కేటగిరీ నుంచి క్వాలిఫై కావడం పట్ల ఆ అమ్మాయి తల్లిదండ్రులు డాక్టర్ సియస్ఆర్ మూర్తి,భారతీలు సంతోషం వ్యక్తం చేశారు. డాక్టర్ సియస్ఆర్ మూర్తి, జ్యుడీషియల్ ప్రివ్యూ లోజడ్జి శివశంకర్ రావు వద్ద వ్యక్తిగత కార్యదర్శి (పియస్)గా విధులు నిర్వహిస్తున్నారు.వైష్ణవి మామ వి.శ్రీనివాస్, మార్కాపురం ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు. వైష్ణవి ఎంబీఏ ఫైనల్ ఇయర్ చదువుతూ నెట్ లో క్వాలిఫై కావడం పట్ల మార్కాపురం వాసులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)